క్లుప్తంగా

లలితా సహస్ర పారాయణం



అమ్మవారి దేవస్థానంలో పారాయణం చేస్తున్న మహిళలు

చీపురుపల్లి: ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. పట్టణానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు లలితా సహస్ర పారాయణం చేశారు.

తక్షణసహాయం అందజేత



మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న నాయకులు

జామి: మండలంలో వెన్నె గ్రామానికి చెందిన నెక్కల నాయుడుబాబు శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఆయన కుటుంబానికి రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, స్థానిక సర్పంచ్ జయలక్ష్మి వైఎస్సార్‌బీమా తక్షణ సహాయం రూ.10 వేలు శనివారం అందజేశారు. మిగతా బీమా సొమ్ము రూ.90 వేలు నామినీ ఖాతాలో జమవుతాయని వారు తెలిపారు. ఎంపీటీసీ రాయవరపు సత్యం, ఉప సర్పంచ్ రావాడ సన్యాసినాయుడు, సచివాలయ కన్వీనర్ సీహెచ్. సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

గుర్ల: మండలంలోని దేవునికణపాకలో సారా తయారీకి సిద్ధం చేసిన 100 లీటర్ల బెల్లం ఊటను ఎస్ఈబీ సిబ్బంది శనివారం ధ్వంసం చేశారు. ఎస్ఈబీ ఎస్ఐలు రాజశేఖర్ నాయుడు, రాజేశ్వ రి మాట్లాడుతూ దేవునికణపాక, కొండ గంట్రేడు, పకీరు కిట్టాలి గ్రామాల్లో సారా తయారీపై నిఘా పెట్టామని తెలిపారు. గ్రామాల్లోఎవరైనా సారా తయారు చేసినా, విక్రయించినా తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జామి విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో పీడీ చంద్రశేఖర్, హెచ్ఎం రెహమాన్

జామి: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్ పోటీలకు జామి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం రెహమాన్ శనివారం తెలిపారు. ఇ టీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో బా లికల విభాగంలో ఫుట్‌బాల్ క్రీడలో ఆర్.ధరణి, బాలుర వి భాగం బాస్కెట్ బాల్ క్రీడలో ఎస్. భానుప్రసాద్ ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టులో స్థానం సాధించారు. విద్యార్థులను, పీడీలు చంద్రశేఖర్,బాబ్జీని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఫొటోలకే పరిమితమా..?

బొండపల్లి: టీడీపీ అధిష్టానం పిలుపు మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను పార్టీ నాయకులు మొక్కుబడిగా నిర్వహిస్తూ, ఫొటోలకే పరిమితమవుతున్నారని ఆపార్టీ మాజీ ఎమ్మెల్యే కె.ఎ. నాయుడు, ఆపార్టీ గజపతినగరం నియో జకవర్గ పరిశీలకులు పొళ్ల ప్రసాదరా వు అసహనం వ్యక్తం చేశారు. మండలంలోని నెలివాడ జంక్షన్ వద్ద ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో గజపతినగరం నియోజ కవర్గ టీడీపీ విస్తృస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. అన్ని గ్రా మాల కు చెందిన ముఖ్య నాయకులతో పాటు, 264 మంది బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకోగా.. సగానికిపైగా బూత్ కన్వీనర్లు, నాయకులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. నాలుగు రోజుల నుంచి స్వయంగా తానే ప్రతీ బూత్ కన్వీనర్‌కు ఫోన్ చేసి సమావేశానికి రావాలని కోరానని, అయినా సగానికి పైగా బూత్ కన్వీ నర్లు రాకపోవడం ఎంతవరకు న్యాయమో వారే ఆలో చించుకోవాలని కె.ఎ.నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను ఇంత వరకు 50 శాతం కూడా పూర్తి చేయలేదని, నాయకులు ఎందుకు ఇంత ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, ఇక నుంచి అయినా గ్రామాల్లోకి వెళ్లి పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ-క్రాప్ జాబితా ప్రదర్శన

దత్తిరాజేరు: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ-క్రాప్‌లో నమోదైన పంటలు, రైతుల వివరాలతో కూడిన జాబితాను మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నామని ఏఓ అనురాధ తెలిపారు. గడసాం ఆర్బీకేలో రైతులతో శనివారం గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఈ-క్రాప్ జాబితాను ఏఓ ప్రదర్శించారు. ఏఓ మాట్లాడుతూ జాబితాలో తప్పులు ఏమైనా ఉంటే రైతులు సరిచూసుకోవాలని సూచించారు. తప్పులను వీఏఏల దృష్టికి తీసుకువస్తే సరిచేస్తారని చెప్పారు.

బస్సు యాత్ర విజయవంతం

- ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే అప్పలనరసయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: నియోజకవర్గంలో మంత్రుల సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగసభ విజయవంతమైందని ఎమ్మెల్యే బొత్స అప్ప లనరసయ్య తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్సుయాత్ర, బహిరంగసభను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలి పారు. బడుగు, బలహీన వర్గాల వారికి మంత్రి పదువులు,నామినేటెడ్ పదవులు ఇచ్చి సామాజిక న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో బలహీనవర్గాలకు తీవ్రఅన్యాయం జరిగిందని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక మంత్రివర్గంలో ఎస్సీ,ఎస్టీ, బీసీలకు సముచిత స్థానం దక్కిందని చెప్పారు. ఉత్తరాంధ్ర నుంచి ఎస్టీ సామాజిక వర్గం నుంచి పాముల పుష్పశ్రీవాణి, పీడిక రాజన్నదొర, బీసీ సామాజిక వర్గం నుంచి బూడి ముత్యాలనాయుడు, ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, ధర్మాన కృష్ణదాస్, సీదిరి అప్పలరాజు తదితరులు మంత్రులు అయ్యారని చెప్పారు. వెనుకబడిన వర్గాలపై టీడీపీకి చిత్తశుద్ధి ఉంటే విజయనగరం, బొబ్బిలి నియోజక వర్గాల్లో కాపు, వెలమలకు ఎమ్మెల్యే టిక్కెట్‌లు ఇవ్వగలరా అని ప్రశ్నించారు. జిల్లాలో సామాజిక న్యాయం గురించి మా ట్లాడే నైతిక హక్కు టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జునకు లేదని అన్నారు. గజపతి నగరంలో సామాజిక సాధికార బస్సుయాత్ర, బహిరంగ సభ విజయవంతం కావడాన్ని జనసేన, టీడీపీ నాయకులు జీర్ణించుకోలేక, అవ గాహనా రాహిత్యంతో మాట్లాడు తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. తమ అనకూల ఎల్లో మీడియా ద్వారా వాస్తవాలను విస్మరించి అబద్ధాలను సృష్టించి దుష్పచా రం చేస్తున్నారని, వారి మాయమాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. టీడీపీ నుంచి జనసేన, జనసేన నుంచి టీడీపీకి వెళుతున్న నాయకులకు ప్రజలు మద్దతు పలకాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. అవకాశవాద రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు స్పష్టతతో ఉన్నారని, ఎంతగగ్గోలు పెట్టినా రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమికి గజపతినగరంతో పాటు రాష్ట్రంలో ఓటమి తప్పదన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నారాయణమూర్తిరాజు, పార్టీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, నాయకులు బెల్లాన త్రినాథరావు, మండల సురేష్, పి.నారాయణమూర్తి, కనకల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పటిష్టంగా మధ్యాహ్న భోజనపథకం అమలు



చీపురుపల్లి: వంట పాత్రలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ,తదితరులు



గుర్ల: ఎండీఎం నిర్వాహకులకు వంటపాత్రలు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు



దత్తిరాజేరు: వంటపాత్రల పంపిణీ వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు

చీపురుపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం పటిష్టంగా అమలవుతోందని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ చెప్పారు. మండలంలోని 64 ప్రభుత్వ పాఠశాలలకు ప్రభు త్వం కేటాయించిన మధ్యాహ్న భోజనంపథకం వంటపాత్రలు, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఆమె ప్రారంభించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలులో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. గతంలో మెనూకు నేటి మెనూకూ చాలా తేడా ఉందని, రోజుకో మెనూతో విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఎంఈఓ ఎం.బూసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

గుర్ల: విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజనం పథకం(ఎండీఎం) నిర్వాహకులకు జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు సూచించారు. మండలంలోని నడుపూరు ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం సమకూర్చిన వంట పాత్రలను ఎండీఎం నిర్వాహకులకు శనివారం అందజేశారు. సర్పంచ్ తాతమ్మ, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం

దత్తిరాజేరు: విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగానే జగనన్న గోరుముద్ద పథకం ద్వారా రోజుకో మెనూతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. మండలంలోని 64 పాఠశాలలకు ప్రభుత్వం కేటాయించిన వంటపాత్రలను ఆయా పాఠశా లలకు వాహనాల ద్వారా పంపిణీని స్థానిక ఉన్నత పాఠశాల వద్ద ఎంఈఓ ఎం.వెంకటరావు తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, జేసీఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్రుడు పాల్గొన్నారు.

పేదల ప్రగతే లక్ష్యంగా పథకాలు



పెదఖండేపల్లిలో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట: రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబం ఆర్థికంగా ఎదగాలి, సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందుకు అనుగుణంగా అనేక సంక్షమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. పెదఖండేపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మె ల్యే ఇంటింటికీ వెళ్లి ప్రతీ కుటుంబానికీ వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వంలో పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరిస్తూ... సీఎం జగన్ సందేశంతో కూడిన బ్రో చర్‌ను అందించారు. ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. విద్య, వైద్యరంగాల్లో సమూల మార్పులు తీసు కువచ్చామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, జేసీఎస్ ఇన్‌చార్జి వాకాడ సతీష్, పోతనాపల్లి, వి.ఆర్.పేట సర్పంచ్‌లు కె.వెంకటరావు, మంచిన శివకోటి, కె.జయశంకర్, నాయకులు ఎర్రపాటి సూర్యనారాయణ, రంభ వెంకటరమణ, చిన్నా మాస్టర్, సతీష్ మాస్టర్, వై.గణేష్, ఎం.రఘు, ఎం.రామారావు, పి.అప్పారావు, టి.శ్రీను, బోదల అక్కుబాబు, భీమవరపు రాంబాబు, పెనగంటి వరలక్ష్మి, ఎర్ర సత్యవతి, భీమవరపు జ్యోతి, పోతల లక్ష్మి, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గౌరమ్మ



గౌరీ పరమేశ్వరుల విగ్రహాన్నిఊరేగిస్తున్న వేపాడ,వల్లంపూడి గ్రామస్తులు

వేపాడ: గౌరమ్మ ఉత్సవాలు వేపాడ-వల్లంపూడి జంటగ్రామాల్లో శనివారం ప్రారంభమయ్యాయి.వేపాడలోని గుత్తివారింటిలో గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను జంటగ్రామాల ప్రజలు శనివారం సాయింత్రం కొలువుదీర్చారు. పార్వతీపరమేశ్వర్ల విగ్రహాలను నాయీ బ్రాహ్మణుల ఇంటి వద్ద నుంచి జంట గ్రామాల్లో ఊరేగించి వేపాడ తీసుకు వచ్చి కొలువుదీర్చారు. పూర్వీకుల నుంచి వస్తున్న సాంప్రదాయం ప్రకారం వేపాడ-వల్లంపూడి జంట గ్రామాల్లో ఒక ఏడాది వేపాడలో గుత్తివారి కుటుంబం ఇంట, మరో ఏడాది వల్లంపూడిలో మాదన వారి ఇంటిలో కొలువుదీర్చడం ఆనవాయితీ. గౌరీ పరమేశ్వరులకు నెల రోజుల పాటు పూజలు చేసి, తర్వాత నిమజ్జనం చేస్తారు.

అవినీతి రహిత పాలన అందిస్తున్నాం

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



గొడియాడ సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

గంట్యాడ: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అవినీతి రహిత, పారదర్శకపాలన అందిస్తోందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలం లోని నీలావతి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గొడియాడలో సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను నూతన భవనాలను ఎమ్మెల్సీపెనుమత్స సురేష్‌బాబుతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో పరిపాలన సులభతరం అయిందని, ప్రజలు మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామాల్లోనే సేవలన్నీ అందుతున్నాయని ,ఎప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తే కానీ ఏపని చేసేవారు కాదని గుర్తు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో దళారీ వ్యవస్థకు, అవినీతికి ఆస్కారం లేదన్నారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయాలకతీతంగా పథకాలు అందిస్తున్నామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఈ నాలుగున్నరేళ్లలో గజపతినగరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి వెయ్యి కోట్ల రూపాయలకు పైగా వెచ్చించామని తెలిపారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, నీలావతి సర్పంచ్ వర్రి సుధారాణి, ఎంపీటీసీ గుల్లిపల్లి మంగమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.నారాయణమూర్తిరాజు, ఇందుకూరి సీతారామరాజు, బి.ఎస్.నాయుడు తహసీల్దార్ పి.నీలకంటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ పి. భవాని తదితరులు పాల్గొన్నారు.

సామూహిక గృహప్రవేశాలకు సిద్ధంకండి



కొత్తవలస: కొత్తవలస జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసమిశ్రా, తదితరులు

కొత్తవలస: జగనన్న కాలనీలతో పాటు సొంతస్థలాల్లో గృహ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని తహసీల్దార్ శ్రీనివాస మి శ్రా సూచించా రు. హౌసింగ్ డేలో భాగంగా కొత్తవలస మేజర్ పంచాయతీ సచివా లయం-4లో పరిధి జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను సర్పంచ్ మచ్చ రామస్వామితో కలిసి శనివారం పరిశీలించారు. కాలనీ లో నిర్మాణానికి అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని, ఇళ్ల నిర్మాణాల దశ ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని తహసీ ల్దార్ చెప్పారు. పంచాయతీ వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరితగతిన పూర్తి చేయండి



వేపాడ: సోంపురంలో గృహ లబ్ధిదారులతో సమావేశమైన ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

వేపాడ: లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని మండల ప్రత్యేకాధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ సూచించారు. హౌసింగ్ డేలో భాగం గా సోంపురంలో ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సొంతస్థలాల్లో 35 మంది లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తిచేశారని, మిగిలిన నలుగురు కూడా త్వరగా పూర్తిచేయాలన్నారు. ఎంపీడీఓ కూర్మనాథ్‌పట్నాయక్, సర్పంచ్ మురిపిండి గంగ రాజు, హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు, విద్యుత్, ఉపాధి, వెలుగు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా

చీపురుపల్లి: స్థానిక సత్యరామ డిగ్రీ కళాశాల వార్షికోత్సవాన్ని కళాశాల కరస్పాండెంట్ జి.ఏ.జగదీష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. నృత్యాలు చేస్తూ విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.



విద్యార్థుల నృత్య ప్రదర్శన

గురుకులం సందర్శన



విద్యార్థినుల నోట్ పుస్తకాలు, టీచర్ల లెసెన్ ప్లాన్స్‌ను పరిశీలిస్తున్న కీ ఫెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆడిట్ బృందంబృందం

వేపాడ: మండలంలోని బక్కునాయుడుపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను కీ ఫెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆడిట్ బృందంతో పాటు జిల్లా గురుకులాల సమన్వయకర్త పద్మజ శనివారం సందర్శించారు. కీ ఫెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆడిట్ బృందం అకడమిక్ ఆడిట్‌తోపాటు 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థుల నోట్ పుస్తకాలు, టీచర్ల లెర్నింగ్ మెటీరియల్, ఇతర రికార్డులను పరిశీలించారు. అనంతరం పదోతరగతి, ఇంటర్ విద్యార్థి నిలు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఆడిట్ బృందంలో పాలకొండ, చీపురుపల్లి, వేపాడ గురుకులాల ప్రిన్సిపాళ్లు బుచ్చిరాజు, రాణిశ్రీ, టి.ఎం.ఫ్లోరెన్స్, ఇంగ్లిష్ జూనియర్ లెక్చరర్ కె.ఎం.పి.నారాయణ ఉన్నారు.


● ప్రజారోగ్యానికి రక్ష



లక్కవరపుకోట: సీతారామపురం శిబిరంలో మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రభుత్వం అమలు చేస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం ప్రజారోగ్యానికి రక్షగా నిలుస్తోందని గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాస రావు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు అన్నారు. ఎల్.కోట మండలంలోని సీతారామపురం, కొత్తవలస మండల కేంద్రంలోని సచివాలయం-4లో, గంట్యాడ మండలంలోని గొడియాడలో, బొండపల్లి మండలంలోని గొల్లుపాలెం, గుర్ల మండలంలోని తాటిపూడిలో శనివారం జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాలు నిర్వహించారు. శిబిరాలను ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు సందర్శించారు. వైద్యసేవలపై వైద్యాధికారులను ఆరా తీశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు. శిబిరాల వద్ద అంగన్‌వాడీ సిబ్బంది పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేశారు.

– గంట్యాడ/లక్కవరపుకోట/కొత్తవలస/బొండపల్లి/గుర్ల



గంట్యాడ: గొడియాడలో వృద్ధుడికి కళ్లద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



కొత్తవలస: కొత్తవలస లో నిర్వహించిన శిబిరంలో ఓపీ నమోదుపై వైద్యులను ఆరా తీస్తున్న ఎంపీపీ గోపెమ్మ, ప్రత్యేకాధికారి పాపారావు



బొండపల్లి: గొల్లుపాలెంలో మహిళకు మందుల కిట్ అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు,అధికారులు



గుర్ల: తాటిపూడిలో పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకుడు సన్యాసినాయుడు

మధ్యాహ్న భోజనం పరిశీలన

దత్తిరాజేరు: స్థానిక ఉన్నత పాఠశాలలో మధ్యా హ్న భోజన వంటలను ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి శనివారం పరిశీలించారు. వంటలురుచికరంగా ఉండడం లేదని పలువురు విద్యార్థులు వారి దృష్టికి తీసుకురావడంతో నిర్వాహకులపై ఎంపీపీ,జెడ్పీటీసీ అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలతో పాటు వసతిగృహాల్లోతనిఖీలు నిర్వహించి, భోజనాలను పరిశీలించాలని ఎంఈఓ వెంకటరావు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంను ఆదేశించారు. మెనూ ప్రకారం, రుచికరంగా వంట చేయని నిర్వాహకులను తొలగించాలని చెప్పారు. వైస్ ఎంపీపీలు అప్పలనాయుడు, రమేష్ వారి వెంట ఉన్నారు.

'రైతే దేవుడు'

మెరకముడిదాం: యాడిక గ్రామంలో 'రైతే దేవుడు' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ రైతు శాస్త్రవేత్త యలకల శంకరరావు మాట్లాడుతూ రైతులంతా పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను వివరించారు. సర్పంచ్ బొత్స మోహన్‌రావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సత్కారం



పావని, మౌనిక, వారి తల్లిదండ్రులు, పీడీ రామారావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చీపురుపల్లిరూరల్: అంతర్జాతీయ టెన్నీకాయిట్ పోటీల్లో బంగారు పతకం సాధించిన గరివిడి మండలం కొండలక్ష్మీపురం గ్రామానికి చెందిన రెడ్డి మౌనికను, గ్రూపు-1లో డీఎస్పీగా ఎంపికైన నెల్లిమర్ల మండలం అలుగోలుకి చెందిన కెల్ల ఉదయ పావనిని పెదనడిపల్లి ఉన్నత పాఠశాల లో శనివారం సత్కరించారు. హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మౌనిక, పావనితో పాటు వారి తల్లిదండ్రులు, పీడీ రామారావును ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మౌనిక, పావనిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచాంచారు.



కొత్తవలస: ప్రకాశరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు

ప్రకాశరావుకు అభినందన

కొత్తవలస: బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో కాంస్యం సాధించిన మండల కేంద్రానికి చెందిన ఎం.ప్రకాశరావును ఎమ్మె ల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అభినందించారు. అర్థన్నపాలెం గ్రామం సమీపంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ప్రకాశరావును శనివారం సత్కరించారు. కొప్పలవెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, నాయకులు పెదిరెడ్ల సూరిబాబు, మదిన అప్పలరమణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఆందోళన

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలోని డీఎఫ్ఎన్, రాధిక మెటల్, మినరల్ సంస్థల్లో భాగంగా ఉన్న ఆక్సైడ్ ప్లాంట్ మూసివేత నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆ ప్లాంట్ కార్మికులు శనివారం ఆందోళన చేశారు. ప్లాంట్‌కు చెందిన వాహనాలను అడ్డుకున్నారు. ప్లాంట్ మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, తమకు పని కల్పించాలని, లేకుంటే వాహనాలను విడిచిపెట్టేది లేదని కార్మికులు పట్టుబట్టారు. గరివిడి ఎస్ఐ ఎల్.దామోదరరావు, పోలీసులు అక్కడికి చేరుకుని కార్మికులతో మాట్లాడి ఆందోళన విరమించే ప్రయత్నం చేశారు. కార్మికులు మాట్లాడుతూ ప్లాంట్‌ను మూసివేసి కార్మికులను తొలగించాలని యాజమాన్యం చూస్తోందని, ప్లాంట్ మూసి వేస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్ యాజమాన్యానికి మోర్ ఎల్లాయిస్ పరిశ్రమ, మైన్స్,పామాయిల్ ప్లాంట్లు ఉన్నాయని, మోర్ ఎల్లాయిస్ పరిశ్రమ ప్రారంభించినప్పుడే ఆక్సైడ్ ప్లాంటులో పని లేకపోతే ఎల్లాయిస్ పరిశ్రమలో పని కల్పించేలా యాజమాన్యానికి-యూనియన్‌కు మధ్య ఒప్పందం జరిగిందని గుర్తు చేశారు. యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని అందుకే ప్లాంట్ వాహనాలను అడ్డుకున్నామని తెలిపారు. కార్మికులతో ఎస్ఐ మాట్లాడుతూ చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించడంతో వాహనాలను విడిచిపెట్టారు. సమస్యను పరిష్కరించే వరకు గత 20రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని సీఐటీయూ నాయకుడు అంబల్ల గౌరినాయుడు తెలిపారు.